
క
థ

ఆంధ్రప్రభ - వంగూరి ఫౌండేషన్
అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల కథల
పోటీలో **5000** రూపాయలు బహుమతి
పొందిన కథ

# పథికుడు





నా ఈ ప్రయాణం ఎక్కడ మొదలు పెట్టానంటే నేను ఏం చెప్పాలి? ఎక్కడ మొదలెట్టాలి? అసలు నేనెవరు? నేనొక నిత్యచైతన్యాన్ని నేనొక

- శాంతాదేవి

అలుపెరుగని వీరుడిని. కష్టజీవిని. కష్టజీవినంటే నాకు డబ్బు లేదనుకునేరు. ఇవాళ నాకు చాలా డబ్బుంది. బాంకుల్లో లక్షలున్నాయి. రెండు ఇళ్లున్నాయి. పొలాలున్నాయి. కానీ రోజు గడవాలంటే కష్టం చేసి తీరాలి. నాకేమని కూర్చోడానికి లేదు.

ఆ రోజుల్లో, అవిభాజ్య భారత దేశంలో పంజాబ్ రాష్ట్రంలో, అంటే ఈనాటి పాకిస్థాన్‌లో కరాచీకి సుమారు 60కి.మీ దూరంలో ఉన్న ఓ గ్రామంలో పుట్టాను నేను. కలిగిన కుటుంబంలోనే పుట్టాను. మా నాన్నగారు టీచరు. మేము ఆరుగురు పిల్లలం. నేను ఆఖరువాడిని. ముందు ముగ్గురు అక్కలు, తరువాత ఇద్దరు అన్నయ్యలు, ఆ తరువాత నేను.

నేను పుట్టిన రెండేళ్లకే అమ్మ జబ్బుచేసి చనిపోయింది. నేను ఆవిడకోసం బెంగపెట్టుకుని ఏడిచే వాడినట. మా నాన్నగారు చెప్తుండేవారు. మా పెద్దక్క నాకు తల్లయ్యింది. కానీ, నాకు జ్ఞాపకం ఉన్నప్పటి నుండి నేను కష్టపడుతూనే ఉన్నాను. నా గురించిన నా మొట్టమొదటి జ్ఞాపకం ఆ రోజూ, నేనూ, పెద్దన్నయ్య వంట చెరకు కొడుతున్నాం. నేను కొడవలితో చీలుస్తున్నాను. కొడవలి నా చేతిమీద పడి వేలు తెగింది. నేను ఏడవడం మొదలెట్టాను.

"ఎందుకేడుస్తావు? వేలు నోట్లో పెట్టుకో! సుఖంగా ఉంటుంది" అన్నాడు అన్నయ్య. వేలు నోట్లో పెట్టుకున్నాను. బాధ తగ్గింది. కన్నీళ్ల మధ్యలోంచి నవ్వాను. అలా కష్టంలోంచి సుఖాన్ని తరచి చూడడం నేర్చుకున్నాను.

మాకు ఆవులూ, ఎద్దులూ ఉండేవి. ఇంట్లో ఒక 10 మంది ఉండేవాళ్లం. ఇందరికీ త్రాగడానికీ, వాడుకోవడానికి, స్నానాలకీ, పశువులకి త్రాగించడానికీ అన్నిటికీ నీళ్లుకావాలి. కావిళ్లు భుజాన వేసుకుని, అన్నయ్యలు, నేనూ

కాలవ నుండి నీళ్లు మోసేవాళ్లం. నాకు ఏడేళ్లప్పుడు నుంచి, చిన్న బిందెలతో నీళ్లు తెచ్చేవాడిని. క్రమంగా బిందెల పరిమాణం పెరిగింది.

ఈ రోజుల్లో కుళాయి త్రిప్పితే నీళ్లు వస్తుంటే ఆ నీటిని వృధాగా వదిలేసే కుర్రాళ్లకు, నీటి కోసం జనం పడే కష్టాలు ఎలా తెలుస్తాయి? నేను చూస్తాను, ఎంత మందో, ముందు కుళాయి తిప్పేసి, ఆ నీరు అలా వృధాగా పోతుంటే, చేతులు రుద్దుకుని, అప్పుడు కడుక్కుంటారు. అలా కారిపోయిన ఒక్కొక్క నీటి బొట్టూ, నా ఒక్కొక్క చెమట బొట్టు అనిపిస్తుందినాకు.

ఈ పనులన్నీ చేసి, స్కూలుకి వెళ్లి చదువుకునేవాళ్లం. చక్కగా చదువకునేవాడిని. ఎప్పుడూ ఫస్టు వచ్చేవాడిని. నేను హయ్యర్ సెకండరీలో ఉన్నాను. జీవితం కష్టాలలో సుఖంగా గడిచిపోతుండగా మా అందరి జీవితాన్ని అతలాకుతలం చేస్తూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యం సంతోషాన్నిస్తే దాని వెంట వచ్చిన విభజన తీరని శోకాన్ని మిగిల్చింది. గుండెలు రగిలే ఆవేదన మిగిలింది.

అలా 17 ఏళ్ల వయసులో, ఒక్కడ్నే చేతిలో డబ్బు లేకుండా, అన్నం పెట్టే నాథుడు లేకుండా ఏడిస్తే అడిగే దిక్కులేకుండా, నడిరోడ్డుమీద నిలబడిపోయాను. నాన్నా వాళ్లు చేరారో లేదో తెలీదు, తెలుసుకునే మార్గంలేదు. అక్కడ్నుంచి కాళ్లీడ్చుకుంటూ కాందిశీకుల శిబిరానికి చేరాను.

అక్కడున్న ఆస్తులూ, ఇల్లూ అన్నీ వదిలేసుకుని చేతిలో ఉన్న సొమ్ముతో, కొద్దిపాటి బట్టలతో, సామానుతో, అందరం అమృతసర్‌కి రైలెక్కాం. ఎందుకంటే అప్పటికి మా పెద్దక్క పెళ్లయి అమృతసర్‌లో ఉంది. పెద్దన్నయ్య ఆర్మీలో చేరి, అంబాలాలో ఉన్నాడు. చిన్నక్క పెళ్లయ్యింది కానీ వాళ్లు ఇంకా దూరంలో ఉన్నారు.

ఆ రైలు ప్రయాణంలో మేము పడ్డ ఇబ్బందులు నేను వర్ణించి చెప్పలేను. నిలబడటానికి కూడా చోటు లేదు. తిండి లేదు. ఇంకో రకంగా ప్రయాణం చేసే సాధనం లేదు. అలాగే ప్రయాణం చేస్తుంటే, ఆ రైలు ఒక చోట ఆగిపోయింది. ఉద్యమకారులు ఆపేసారు. అక్కట్నుంచి ఊళ్లోకి వచ్చి బస్సెక్కుదామని అందరం వెళ్లాం. బస్సులో అలాగే రద్దీగా ఉన్నాయి. బస్సుల టాపుల మీద కూడా మనుష్యులున్నారు. నాన్నగారు, అక్క, అన్నయ్య ఎక్కారు. నేను ఎక్కబోతున్నాను. ఇంతలో ఎక్కడ్నుంచో ఒక పెద్ద గుంపు కేకలు పెడుతూ అటు వచ్చేసరికి, డ్రైవరు కంగారుగా బస్సు నడిపేసాడు. నేను బయట్నుంచి, నాన్న లోపల్నించి అరుస్తూనే వున్నాం. బస్సు ఆపలేదు.

అలా 17 ఏళ్ల వయసులో, ఒక్కడ్నే చేతిలో డబ్బు లేకుండా, అన్నం పెట్టే నాథుడు లేకుండా ఏడిస్తే అడిగే దిక్కులేకుండా, నడిరోడ్డుమీద నిలబడిపోయాను. నాన్నా వాళ్లు చేరారో లేదో తెలీదు, తెలుసుకునే మార్గంలేదు. అక్కడ్నుంచి కాళ్లీడ్చుకుంటూ కాందిశీకుల శిబిరానికి చేరాను.

ఒకళ్లను చెయ్యిజాపి అడగడం నాకు అవమానం. అక్కడ ఆశిబిరంలో రొట్టెలు అవీ పంచేవారు. అందినప్పుడు తినేవాడిని. అక్కడా, అక్కడా పనులు చేసుకుంటూ, నెమ్మదిగా, ఒకళ్లిద్దరిని మంచి చేసుకున్నాను. ఒక పెద్దాయన నా మీద దయతలచి, తన ఇంట్లో పనికి పెట్టుకున్నాడు. అక్కడ నాలుగు నెలలుండి, కాస్త డబ్బులు సంపాదించుకుని, పరిస్థితులు కుదట పడ్డాక, ఒకరోజు బయల్దేరి అమృతసర్ చేరుకున్నాను. అక్కవాళ్ల ఆనందం వర్ణనాతీతం. అక్కనన్ను ఆదరించి, దగ్గరపెట్టుకుని కొన్ని రోజులకి నాన్నగారి దగ్గరకు చేర్చింది. నాన్నగారికి నా తెలివితేటల మీద చాలా నమ్మకం. కాని విధివైరీత్యానికి భయపడి బెంగపెట్టుకున్నారు. ఆ తరువాత ఉపాధి వెతుక్కుంటూ అందరం ఢిల్లీ చేరాం. అన్నయ్య ఒక్కడి సంపాదన ఏ మూలకి? నేనూ, చిన్నన్నయ్య పనులు వెతుక్కున్నాం. కనిపించిన పనల్లా చేసాను. ఒక కంపెనీలో డెయిలీ లేబరుగా చేరాను. ఇంజన్లు పనితీరు, వాటిలోని మర్మాలు గమనిస్తూ ఉండేవాడిని. ప్రైవేటుగా చదువుకుని AIME పాసయ్యాను. ఇంజనీరునయ్యాను. ఇంజనీరుగా ఒకటీ రెండు కంపెనీల్లో పనిచేశాను. తరువాత స్వంత ప్రాక్టీసు పెట్టాను.

ఎన్నో కంపెనీలకి అడ్వయిజర్‌ని నేనిప్పుడు జీవితంలో పడ్డ కష్టాలన్నీ నా జీవిత హర్మ్యానికి పునాది రాళ్లయ్యాయి. నా జీవితంలో నాకు జరిగిన ఒక అతిపెద్ద విషయం, మధురమైన విషయం, నా పెళ్లి, నేను ఇంజనీరుగా పనిచేస్తున్న కంపెనీలోని ఒక సీనియరు, నా జీవితగాథ విని, నా పట్టుదల, పనితనము చూసి, తన కూతురునిచ్చి వివాహం చేసారు. గౌరి నా జీవిత పథాన్నే మార్చేసింది. ఆమె ఎంతో సుగుణవతి. తనతో సహజీవనం నా బాధలను మరిపింపచేసింది. ముగ్గురు పిల్లలు పుట్టారు. వాళ్లను చదివించాను. పెద్దవాళ్లను చేసాను. పెళ్లిళ్లు చేసాను.

కాలగమనంలో ఎన్నో మార్పులు వచ్చాయి. నాన్నగారు నా దగ్గరే తుదిశ్వాస విడిచారు. ఆయన పెద్ద వయసులో ఆయనకు నేను, నా భార్య ఎంతో సేవ చేసాము. ఆయన దీవెనలు వలన నేను వృత్తిలో చాలాపైకి వచ్చాను. సంపాదన బాగా పెరిగింది. పెద్దఇల్లు కట్టుకున్నాను. నాకూ 65 ఏళ్లు వచ్చాయి. అన్నీ చక్కగా నడుస్తున్నాయని నేను కాస్త రిలాక్సవ్వబోయాను. ఇంక నా జీవితం ఒడ్డున పడింది ఒడుదుడుకులు లేవనుకున్నాను. దేవుడు బహుశః అనుకున్నాడు లావుంది. వీడికెంత పొగరు అని! అంతే మా ఆవిడను తీసికెళ్లిపోయాడు. చక్కగా ఉన్న మనిషి, ఉన్నట్లుండి కడుపులో నెప్పి అంది. చిన్న ప్రేగుల్లో ఇన్ఫెక్షన్ అన్నారు. అది ఎక్కువయిపోయింది. హాస్పిటల్‌లో పెట్టాం. ఇంతలో కేన్సర్ అన్నారు. సమస్య మొదలయినప్పటినుంచి నెల రోజుల్లో అంతా అయిపోయింది.

మా నాన్న పోవడం కంటే, పార్టిషన్ కంటే అన్నింటికంటే నాకు ఇది చాలా పెద్ద కష్టం. ఏం చెయ్యను? ఎవరికి చెప్పుకోను ? ఎలా ఊరట పొందను? మళ్లీ ఒంటరి ప్రయాణం మొదలెట్టాను.

గౌరి పోయి సంవత్సరం పూర్తయ్యింది. కాని అక్కడితో దేవుడు నన్ను క్షమించలేదు. నా కూతురిని ప్రేమించి పె చేసుకున్న నా అల్లుడు, ఇంకో అమ్మాయి ఆకర్షణలో పడి, నిం దీని నెత్తిని వేసి, విడాకులిచ్చేసాడు. నేను వెళ్లి ఎం బ్రతిమాలినా, అతడు మారలేదు. చంద్రుడ్నే చేరిన ఈ మానవుడు, మనుష్యుల గుండెల్నే మార్చిన ఈ మానవుడు మనుష్యుల స్వభావాన్ని మాత్రం మార్చలేకున్నాడు, ఇది విం కాదూ?

# — వ్యక్తిత్వ వికాసం - ఓ కరదీపిక —

# మానవవనరుల సద్వినియోగం

కస్తూరి మురళీకృష్ణ విరచిత భారతీయ వ్యక్తిత్వవికాసం పుస్తకం 'మొబైల్' కరదీపిక. విజయ సూత్రాలను రచయిత చక్కగా విశ్లేషించారు. సంవత్సరానికి 12 నెలల్లా, 12 శీర్షికలతో 350 పేజీల పుస్తకాన్ని 150 రూపాలకే అందించారు. కవర్ పేజీకి అనుగుణంగా మన భారతీయ తత్త్వవేత్తల భావనలను ఔపోసన పట్టి సారాన్ని పుస్తకంగా ఆవిష్కరించారు.

ఈ పుస్తకంలో విజయం, మనస్సు, దైవభావన, ఆదర్శం, మాట, భయం, ఆలోచనలు, బ్రహ్మ చర్యం, శాంతం, ధనం అధికారం, వ్యక్తిలోని జిజ్ఞాసను శీర్షికలతో మనకు తేట తెల్లం మనకు ఎలా ఉపయోగపడతాయో మురళీకృష్ణ వివరించారు. ఆధ్యాత్మిక అంశాలను నేటి పరిస్థులకు అన్వయించి వాటిని గుళికలకు పాఠశాలకు అందించటం సులభసాధ్యం కాదు. కస్తూరి మురళీకృష్ణ చేయి తిరిగిన రచయిత. సునా యాసంగా కఠినమైన విషయాలను సరళీకరణ చేయగలరు.

వ్యక్తిగత బాధ్యతలతో పాటు, సామాజిక బాధ్యతలను ఎలాగుర్తించి సమన్వయం సాధించాలో వివరించారు. గురూజీ గోల్వాల్కర్, మహాత్మాగాంధీ, శివాజీ ధర్మ, సమాజరక్షణకు ఎలా కంకణం కట్టుకున్నారో వివరించారు. వీరసావర్కర్ శిక్షలను చిరునవ్వుతో అనుభవించి ఎలా ఉత్తమ వ్యక్తిగా నిలిచారో చేశారు. నేడు మన దేశంలో కార్పొరేట్ గురువులకు కొదువ లేదు. శ్రీశ్రీ రవిశంకర్, జగ్గీవాసు దేవ్, స్వామి సుఖబోధానంద, స్వామి ఋషి ప్రభాకర్, ఆచార్య ప్ర సాదరాజు ఇలా పలువురు దేశవిదేశాలలో పర్యటిస్తూ వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తున్నారు.




మన పెరటిలోను జామ పండులా, వేమన సుమతీ, భాస్కరశతకాలు, పురాణాలు, వేదాలు, ఉపనిషత్తులను శోధించి సాగరమధనంలోని మణుల సంకలనాన్ని మనకు కస్తూరి వారు ఎమెస్కో బుక్స్ సంస్థ ద్వారా అందించారు. నేడు రాబిన్ శర్మ 'ఫెరారీ' పుస్తకం విశ్వవిఖ్యాతమైనది. శర్మ భారతీయ మూలాలను ఎలా అందించాలో పాఠకుల నాడిని తెలుసుకున్నాడు. నేడు భగవద్గీత, రామాయణం, భారతం గ్రంథాలను పాఠకుల మనస్సుదోచేట్లు అందించాల్సిన అవశ్యం ఎంతైనా వుంది. విదేశీయులు ఈ గ్రంథాలను పరిశోధించి నేటికాలానికి మనం ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారాలను అందిస్తున్నారు.

సంస్కృతంలో ఉన్న శ్లోకాల తత్వాలను వివిధ సందర్భాలలో రచయిత వివరించారు. అబ్దుల్ కలాం మన భారతీయ సంస్కృతి నుండి ఎంతో స్ఫూర్తి పొందారు. వారి వ్యక్తిత్వ వికాసమే ఎందరికో ఆదర్శ ప్రాయం.

ఈ పుస్తకం నకారాత్మతక భావనలను దూరం చేసి సృజనాత్మకత, సంకల్ప దృష్టికి దారి తీస్తుంది. వ్యక్తిత్వ వికాసానికి స్వామి వివేకానంద బోధనలు ఎంతో ఉపకరిస్తాయి. వారు లక్ష్యం చేరే వరకూ విశ్రమించ వద్దంటారు. శ్రీకృష్ణుని గీతాసారాన్ని మనం సరిగా అన్వయించుకుంటే రోజువారీ సమస్యలకు జవాబులు దీనిలోనే దొరుకుతాయి. సుందరకాండలో ఆంజనేయస్వామి ఓ గొప్ప సైకాలజిస్ట్‌లా వ్యవహరిస్తాడు.

భారతీయ వ్యక్తిత్వ వికాసం పుస్తకం విభిన్న రంగాలవారికి తమ కర్తవ్యనిర్వహణలో నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఉపయుక్తంగా వుంటుంది.

ఈ పుస్తకంలో చిత్రాలు, కేరికేచర్స్, బాక్స్ ఐటమ్స్ వుంటే మరింత బాగుండేది. పునర్ముద్రణలో ఈ అంశాలను పరిశీలించగలరు. మానవ వనరులను సద్వినియోగం చేసుకొనే మేనేజ్ మెంట్ వారికి ఈ పుస్తకం ఎంతో మేలు చేస్తుంది. ఎమెస్కో బుక్స్ కృషి కారణాన పాఠకులలో జిజ్ఞాస పెరుగుతుంది.

- దండు కృష్ణవర్మ

---

ఇద్దరు పిల్లలతో, నెత్తిమీద నిందతో, దిగజారిన ఆత్మస్థైర్యంతో, నా కూతురు నా ఇంట్లో అడుగు పెట్టింది.

"నాన్నా నా తప్పులేదు" అంటూ నన్ను పట్టుకుని బావురుమంది. నా పిల్లను నేను అక్కున చేర్చు కున్నాను.

"నీ తండ్రి బాగుండగా నీకు కష్టం రానియ్యడమ్మా" అని ఓదార్చి ధైర్యం చెప్పాను. పిల్లలను స్కూళ్లలో చేర్పించాను. నా కూతురు చదువుకున్నది. దానికి సరిపడిన ఉద్యోగంలో పెట్టాను.

ఈసారి మళ్లీ రెట్టింపయిన బాధ్యతలతో ప్రయాణం మొదలెట్టాను. భగవంతుడి మీద నమ్మకం పెట్టుకుని, నా మీద ఉన్న బాధ్యతలను నెరవేర్చుకునే ప్రయత్నంలో గమ్యం వెతుక్కుంటూ, తరగని జీవితపుబాటలో, అలుపెరగకుండా ప్రయాణం చేస్తున్న బాటసారిని నేను. నా బాధ్యతలు తీర్చుకుని, నా తండ్రిని కలవడమే నా ఈ ప్రయాణపు గమ్యం.ప్రగతి పథంలో ప్రయాణము చేస్తున్న పథికుడను నేను.